నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

సోమవారం 18 డిసెంబర్ 2023
MONDAY, DECEMBER 18, 2023

NAGARKURNOOL

పేజీలు : 8
PAGES


## ధనుర్మాస శోభ

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- ఉదయం నుంచే ప్రత్యేక పూజలు
- స్వామి వారికి అభిషేకం

లోపలి పేజీల్లో..



పాలమూరులో అమ్మవారికి పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు



నారాయణపేట జిల్లా మక్తల్ శివారులోని పంటపొలాల్లో సంచరిస్తున్న కృష్ణజింకలు

# రైతుల కష్టం.. కృష్ణార్పణం

- మక్తల్ నియోజకవర్గంలో కృష్ణ జింకల బెడద
- సాగు నీటి వనరులతో పెరిగిన సంతతి
- గుంపులు గుంపులుగా పొలాలపై దాడి
- కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న వైనం
- పంటలను కాపాడాలని రైతన్నల వేడుకోలు

సెంటర్ స్ప్రెడ్‌లో..

చూడముచ్చటైన అందంతో.. చురుగ్గా కదులుతూ.. చెంగు చెంగున గంతులేస్తూ పరిగెడుతుంటే.. ఎంతటి వారైనా వాటి విన్యాసాలకు ముగ్ధులవ్వాల్సిందే.. వాటి సోయగాలను తిలకించేందుకు పర్యాటకులు సైతం పోటీ పడుతుంటారు. అలాంటి కనువిందు చేసే కృష్ణ జింకలు రైతుల పాలిట శాపంగా మారాయి. మక్తల్, మాగనూరు, కృష్ణ, నర్వ మండలాల్లో కృష్ణ జింకల బెడద తీవ్ర స్థాయిలో ఉన్నది. జింకల సంతతి భారీ స్థాయిలో పెరిగిపోవడం, నదీ తీర ప్రాంతం కావడంతో ఒక్కో గుంపులో 30 నుంచి 50 జింకలు వచ్చి పంట పొలాలపై దాడి చేస్తున్నాయి. ఆరుగాలం కష్టించి పండించిన ఆముదం, చిరుధాన్యాల పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో రైతన్నలు బెంబేలెత్తుతున్నారు. కంటిమీద కునుకులేకుండా రాత్రింబవళ్లు పొలాలగట్లపై నిద్ర కాస్తూ పంటలను కాపాడుకుంటున్నారు. గత కేసీఆర్ సర్కార్ కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో 74 ఎకరాలను అటవీ శాఖ అధికారులకు కేటాయించింది. ఇందులో ఫినిషింగ్ ఏర్పాటు చేసి కృష్ణ జింకలను ఒక సమూహంలోకి తీసుకురావాలని కేంద్రానికి నివేదిక పంపింది. అయినా కేంద్రం నుంచి అనుమతులు రాకపోవడంతో ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కృష్ణ జింకల నుంచి పంటలను రక్షించేలా చర్యలు తీసుకోవాలని రైతన్నలు వేడుకుంటున్నారు.

- మక్తల్ టౌన్, డిసెంబర్ 17

## యాజమాన్య పద్ధతులు తప్పనిసరి



- మామిడి తోటల్లో నీటి, ఎరువుల యాజమాన్యం పాటించాలి
- ఆకుగూడు, తేనె మంచు పురుగు నివారణ చర్యలు చేపట్టాలి
- వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

వివరాలు 4లో..

## బాబోయ్ దొంగలు

- వరుస చోరీలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
- రూ.లక్షల నగదు, బంగారంతో పరారీ
- నిద్రావస్థలో పోలీసు యంత్రాంగం
- మక్తల్‌లో అంతుచిక్కని దొంగతనాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..



దొంగలు ప్రజలను హడలెత్తిస్తున్నారు. వరుస చోరీలతో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. పథకం ప్రకారం తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేస్తున్నారు. మక్తల్ పట్టణంలో వారం వ్యవధిలోనే పలు కాలనీల్లోని ఇండ్లల్లోకి చొరబడ్డారు. ఓ పథకం ప్రకారం దుండగులు వరుస చోరీలకు పాల్పడుతున్నారు. దాదాపు పది ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడి రూ.లక్షల నగదు, బంగారం దోచుకెళ్తున్నా.. పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దొంగతనాలకు పాల్పడుతున్న వారు ఒకేరకమైన మాస్కులు వేసుకోవడంతో ఎక్కడి నుంచి వచ్చారనేది ప్రశ్నార్థకంగా మారింది. పట్టణంలో నిత్యం పెట్రోలింగ్ నిర్వహించి దొంగలను పట్టుకొని చోరీ జరిగిన సొత్తు రికవరీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- మక్తల్, డిసెంబర్ 17